క్లుప్తంగా

ఆదివాసీ హక్కులపై 24న బహిరంగ సభ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సూర్యాపేట : ఆదివాసీ హక్కులు– కార్పొరేటీకరణ, కగార్ హత్యాకాండ–కాల్పుల విరమణ అంశంపై ఈ నెల 24న హన్మకొండలోని అంబేద్కర్ భవన్‌లో బహిరంగ నిర్వహించనున్నారు. ఈ సభను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం కొత్త బస్టాండ్ సెంటర్‌లో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు భద్రయ్య, సుధాకర్, మండారి డేవిడ్ కుమార్, వెంకట్ రెడ్డి, మట్టిపెల్లి సైదులు, చంద్ర పుల్లారెడ్డి, సత్యనారాయణ, సైదులు, నర్సయ్య పాల్గొన్నారు.

28లోగా దరఖాస్తు చేసుకోవాలి

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట) : ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశానికి ఈనెల 28 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆత్మకూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ శ్రవణ్ కుమార్ తెలిపారు. బుధవారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనంలో సమ భావన సంఘం మహిళలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమ భావన సంఘాల్లోని మహిళలు ఓపెన్ స్కూల్లో చదివేందుకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం రాము, ఉపాధ్యాయులు పసుపులేటి రఘు, సీసీ చందు, యాదగిరి, సమ భావన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యూరియా సరఫరాలో రైతులను ఇబ్బంది పెట్టొద్దు



తిరుమలగిరిలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తుంగతుర్తి వ్యవసాయ శాఖ ఏడీఏ ఎల్.రమేష్ బుధవారం తనిఖీ చేశారు. రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు పెట్టొద్దని, స్టాక్ వివరాలను నోటీస్ బోర్డులో ఉంచాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ హరిప్రసాద్, నాగారం సీఐ నాగేశ్వరరావు, వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఆర్ఐ జార్జిరెడ్డి, ఏఈఓ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

చీదెళ్లలో రెండు డెంగీ కేసులు నమోదు

పెన్‌పహాడ్: మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో డెంగీ కేసులు నమోదైనట్లు మండల వైద్యాధికారి రాజేష్ బుధవారం తెలిపారు. గ్రామానికి చెందిన తుమ్మల లింగయ్యతో పాటు ఆయన కుమార్తె తుమ్మల తులసి ఈ నెల 19న తీవ్ర జ్వరంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చినట్లు పేర్కొన్నారు. రక్త పరీక్షల నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించి టెస్టులు నిర్వహించగా.. డెంగీ లక్షణాలు కన్పించినట్లు చెప్పారు. విషయం తెలుసుకున్న ఎంపీడీఓ జానయ్య గ్రామానికి చేరుకొని గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు.

అర్వపల్లిలో కంటి వైద్యశిబిరం



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

అర్వపల్లి : అర్వపల్లిలో బుధవారం లయన్స్ క్లబ్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపు ఆర్గనైజర్ బాణాల వీరేందర్‌చారి మాట్లాడుతూ.. సూర్యాపేట లయన్స్‌క్లబ్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు, ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. వైద్య శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా 150 మందికి కంటి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో విజన్ టెక్నీషియన్ బండారు స్వాతి, సిబ్బంది పాల్గొన్నారు.

యువత ఉన్నతస్థాయికి ఎదగాలి

మద్దిరాల : యువత ఉన్నతస్థాయికి ఎదిగి, రెడ్డిగూడేనికి మంచి పేరు తీసుకురావాలని ఎస్ఐ వీరన్న కోరారు. బుధవారం మద్దిరాల మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్, గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలపై యువతకు అవగాహన కల్పించారు.

ప్రయాణం నరకప్రాయం

- వర్షం వస్తే రోడ్డంతా బురదమయం
- రోడ్డు సౌకర్యం లేక అవస్థలు పడుతున్న కాకి తండావాసులు



అధ్వానంగా ఉన్న తండాకు వెళ్లే రోడ్డు

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట): మండల పరిధిలోని కొత్త తండా గ్రామపంచాయతీ ఆవాస గ్రామమైన కాకితండాకు బీటీ సౌకర్యం లేక వర్షాకాలంలో మట్టి రోడ్డంతా బురదమయంగా మారుతోంది. నడవడానికి కూడా వీలు లేకుండా ఉండడంతో పాఠశాలలకు వెళ్లేందుకు విద్యార్థులు, వివిధ పనులపై ఇతర గ్రామాలకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారు. సూర్యాపేట– నూతనకల్ ప్రధాన రహదారికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉండే కాకి తండాకు మెటల్ రోడ్డు గాని బీటీ రోడ్డు గాని లేకపోవడంతో మట్టి రోడ్డుపైనే ప్రయాణాలు సాగిస్తున్నారు. వర్షాలు వచ్చిన సమయంలో రోడ్డంతా బురదమయంగా మారి ఆ రోడ్డుపై ఆటోలు గానీ బైకులు గాని వెళ్లే పరిస్థితి లేదు. తండా నుండి కొత్త తండాకు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు వివిధ పనులపై వెళ్లే వారు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి తమ తండాకు వెంటనే బీటీ రోడ్డు మంజూరు చేయించి తమ కష్టాలు తీర్చాలని తండావాసులు కోరుతున్నారు.

వర్షం వస్తే వేరే ఊరికి వెళ్లలేక పోతున్నాం



ఏ మాత్రం వర్షం వచ్చినా తండా నుంచి వేరే గ్రామానికి వెళ్లేందుకు దారి లేదు. ఆపద వస్తే కనీసం అంబులెన్స్ కూడా వచ్చే పరిస్థితి లేదు. పిల్లలు బడికిపోయేందుకు బురదలోనుంచి వెళ్లాల్సి వస్తుంది. అధికారులు స్పందించి బీటీ రోడ్డు మంజూరు చేయించాలి.

–పాతులోతు నాగు

పిల్లలు బడికి పోవడానికి ఇబ్బంది అవుతోంది



వర్షం పడితే రోడ్డంతా బురదమయం అవుతుండడంతో పిల్లలు బడికి వెళ్లడానికి ఇబ్బంది అవుతుంది. ముసలి వాళ్లు సైతం బురదలో నడవలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు.

– పాతులోతు జ్యోతి

నూతన టెక్నాలజీపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ గంగాధర్‌రావు

సూర్యాపేటటౌన్ : ఇంజనీరింగ్‌లో చేరే విద్యార్థులు నూతన టెక్నాలజీపై అవగాహన ఉండాలని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ గంగాధర్ రావు, సెక్రటరీ సత్యేందర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ ప్రొఫెసర్ రమణ నాయక్, ట్రెజరర్ జైరాజ్, ఎగ్జిబిషన్ సొసైటీ మెంబర్స్ ప్రభాశంకర్, రాజేశ్వర్, ఇంజినీర్ శ్యాంప్రసాద్ రెడ్డి, రామ్ కిషన్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

అర్వపల్లి : అర్వపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశించారు. బుధవారం స్థానిక పీహెచ్‌సీని ఆయన తనిఖీ చేశారు. స్థానిక బతుకమ్మ కుంట వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను పరిశీలించారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు సుంకరి జనార్దన్, బైరబోయిన మహారాజు, డాక్టర్ నగేష్‌నాయక్, నర్సింగ్ అధికారిణి సునిత, ఫార్మసిస్ట్ అనూష, సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

సూర్యాపేట అర్బన్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి, వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాక గ్రామపంచాయతీలు నిర్వీర్యం అవుతున్నాయన్నారు. ఈనెల 21 నుంచి 31 వరకు గ్రామాల్లో సర్వే నిర్వహించి, వచ్చేనెల 1వ తేదీ నుంచి 10 వరకు గ్రామ పంచాయతీలు, కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వచ్చే నెల 22న కలెక్టరేట్ ముట్టడిస్తామని చెప్పారు. సీపీఎం మండల కమిటీ సభ్యుడు నాగిరెడ్డి శేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, కొప్పుల రజిత, సీపీఎం మండల కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి, మండల కమిటీ సభ్యులు పొదిల అంజయ్య, జలగం సత్తయ్య, రెడ్డి మోహన్ రెడ్డి, మామిడి సాగర్, మారపాక మట్టయ్య, పాముల కృష్ణ పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నకు నివాళి



సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీఐ నాగేశ్వర్‌రావు, గౌడ సంఘం నాయకులు

నాగారం : సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాగారం సర్కిల్ సీఐ నాగేశ్వర్‌రావు, ఎంపీడీఓ మారయ్య కోరారు. బుధవారం నాగారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ మొల్కపురి శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మొల్కపురి పుల్లయ్య, నారగాని వీరయ్య, జెరిపోతుల సోమయ్య, మొల్కపురి మధు, మొల్కపురి వెంకన్న, చిలుకూరి మహేష్, మొల్కపురి మనీ, మహేష్, తిరుమలగిరి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ మురళీధర్, రామచంద్రన్ గౌడ్, సుందర్, గిరిగౌడ్, సురేష్ పాల్గొన్నారు.

అంజన్న జీవితం స్ఫూర్తిదాయకం



అంజన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజానాట్య మండలి నాయకులు

సూర్యాపేట అర్బన్: ప్రజా కళాకారుడు కారుపోతుల అంజన్న జీవితం స్ఫూర్తిదాయకమని ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకన్న అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీపీఎం భవన్‌లో అంజన్న వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బచ్చలకూర రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలుగురి గోవింద్, జిల్లా ప్రజా సంఘాల నాయకులు జిల్లా పల్లి నరసింహారావు, వీరబోయిన రవి, కొప్పుల రజిత, మేకన బోయిన శేఖర్, మేరెడ్డి కృష్ణారెడ్డి, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా బాధ్యులు కందుకూరి శ్రీకాంత్, నంది పాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అంజన్నకు నివాళి

తిరుమలగిరి (తుంగతుర్తి) : తాటిపాములలో బుధవారం ప్రజా నాట్య మండలి కారుపోతుల అంజన్న వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య, తాటికొండ సీతయ్య, కరుణ, సుందర్, వీరన్న, వీరపాపయ్య, మల్లయ్య, కాంతయ్య, యాదగిరి, దయాయాదవ్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు సహకరించాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసరావు

నూతనకల్: ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు సుతారీ మేస్త్రీలు, ఐరన్, సిమెంట్ దుకాణదారులు సహకరించాలని తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఐరన్, సిమెంట్ ట్రేడర్స్, సుతారీ మేస్త్రీలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మేస్త్రీలు లబ్ధిదారులను అధిక మొత్తంలో డబ్బులు అడగకుండా పనికి అనుగుణంగా తీసుకోవాలని సూచించారు. అందరూ సహకరిస్తే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సునిత, హౌసింగ్ అధికారులు, ఐరన్, సిమెంట్ దుకాణదారులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

నూతనకల్: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం నూతనకల్ మండల కేంద్రంతో పాటు కొత్త తండా, పెద నెమిల గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెన్నా రెడ్డి వివేక్‌రెడ్డి, పాల్వాయి నాగరాజు, ఎంపీడీఓ సునిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, ఎంపీఓ శశికళ, బండపల్లి సాగర్, ఇమ్మారెడ్డి రాజాబహదూర్‌రెడ్డి, చురుకంటి చంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన

చివ్వెంల(సూర్యాపేట) : అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. బుధవారం చివ్వెంల మండల పరిధిలోని జి.తిర్మలగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరన్న నాయక్, మాజీ జెడ్పీటీసీ రమేష్ పాల్గొన్నారు.

బాలికా చైతన్యంపై అవగాహన



మాట్లాడుతున్న చైతన్య

తిరుమలగిరి (తుంగతుర్తి) : బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికల విద్య, మానసిక స్థితి, ఆరోగ్య పోషణపై తిరుమలగిరి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సోషల్ మీడియా ప్రభావం బాలికలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో అనే అంశాన్ని మహిళా సాధికారికత జిల్లా కోఆర్డినేటర్ చైతన్య వివరించారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంజీవ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్, రేవతి, భవ్యశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల ప్రారంభం

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట) : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని సెక్టోరియల్ అధికారి శ్రవణ్ కుమార్ కోరారు. ఆత్మకూర్ మండల పరిధిలోని పాతర్ల పహాడ్ ఎక్స్ రోడ్డు విజయనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రైమరీ పాఠశాలను బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈఓ ధారాసింగ్, తహసీల్దార్ అమీన్ సింగ్, ఎంపీడీఓ ఎండీ హసీం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి



భానుపురి : రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్వోత్తమ్‌రెడ్డి, వేణారెడ్డి



పెన్‌పహాడ్: దూపహాడ్‌లో రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భానుపురి (సూర్యాపేట) : ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకే దక్కుతుందని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక జమ్మిగడ్డ సమీపంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి వారు నివాళులర్పించారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రగడ అనురాధ కిషన్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, దండు మైసమ్మ ఆలయం చైర్మన్ కరుణాకర్ రెడ్డి బైరు శైలేందర్, వెన్న మధుకర్ రెడ్డి, నాగుల వాసు, అన్నమయ్య రాము, రుద్రంగి రవి, పంతంగి దశరథ, మద్దెబోయిన శ్రీనివాస్, పోలగాని బాలు, కోడి శివ పాల్గొన్నారు.

విద్యారంగంలో అనేక సంస్కరణలు

తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్‌గుప్తా, ఉండ్రుగొండ గిరిదుర్గం చైర్మన్ ఊర రామ్మూర్తి యాదవ్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ముదిరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వల్దాస్ దేవేందర్, జ్యోతి కరుణాకర్, నిమ్మల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంచం అంజయ్య, గుండా ఉదయ్, పిల్లల రమేష్ నాయుడు, యాట ఉపేందర్, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

మద్దిరాల : మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మద్దిరాల మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అనెపర్తి జ్ఞానసుందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ సర్పంచ్ ప్రమీల, మాజీ ఉప సర్పంచ్ తిరుమలేష్, అంగిరేకుల వెంకన్న, ఉబ్బని జాన్, అనిత, సాయిబాబా పాల్గొన్నారు.

నూతనకల్: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి కోరారు. బుధవారం నూతనకల్ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ, ఇమ్మారెడ్డి రాజాబహదూర్‌రెడ్డి, ఇరుగు కిరణ్, చురుకంటి చంద్రారెడ్డి, నెల్లుట్ల మహేష్ బండపల్లి సాయిలు, బత్తిని వెంకటేశ్వర్లు, సాయి పాల్గొన్నారు.

తుంగతుర్తి : భావితరాల టెక్నాలజీ కోసం టెలికమ్యూనికేషన్ అందించిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకే దక్కిందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొండ నాగరాజు, కలకోట్ల మల్లేష్, ఆకారం ముత్తిలింగం, మిరియాల శ్రీను, దేవదానం పాల్గొన్నారు.

అర్వపల్లి: మండల పరిధిలోని కొమ్మాలలో బుధవారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్, మండల అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మోరపాక సత్యం, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు కుంటిగొర్ల శ్రీనివాస్, బాషపోలు శ్రీను, బొరోజు ఉపేందర్, బాసాని లక్ష్మయ్య, బన్సరి ఉపేందర్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్తి కేశవులు కోరారు. రాజీవ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని బుధవారం మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం ఆర్తి కేశవులు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేసి దేశ ప్రజల కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. కార్యక్రమంలో దొంగరి సైదులు, వెంకన్న, బిట్టు కోటయ్య, నవీన్, పెద్దప్రోలు సునీల్, గోపగాని లక్ష్మీనారాయణ, జూకూరి గాంధీ, బిట్టు భాస్కర్, రవీందర్, నాగరాజు, ఉపేందర్, సతీష్, వీరభద్రం, సతీష్ పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : తిరుమలగిరిలో బుధవారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మూల అశోక్‌రెడ్డి, హఫీజ్, వేణురావు, లక్ష్మయ్య, శ్రీనివాస్ యాదవ్, లింగయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి భావాన్ని అలవర్చుకోవాలి



కొమ్మాలలోని ముత్యాలమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్‌కుమార్

అర్వపల్లి : ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ కోరారు. మండల పరిధిలోని కొమ్మాల ఎస్సీ కాలనీలో గల ముత్యాలమ్మ దేవాలయంలో బుధవారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, మాజీ ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, డాక్టర్ తాడూరి రామకోటి, గడ్డం వెంకన్న, దాసరి భిక్షం, హేమంత్, మహేష్, యుగేందర్, ప్రవీణ్, ప్రశాంత్, వెంకట్, నరేష్, సతీష్, ఉపేందర్ పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం చెల్లించాలి



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు

అర్వపల్లి : భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు. అర్వపల్లిలోని పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సీపీఎం నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షానికి దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతు చేయించాలని, ఇల్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. ప్రజా సమస్యలపై ఈ నెల 21 నుంచి సర్వే, సెప్టెంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించే ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, కందాల శంకర్‌రెడ్డి, మండల కార్యదర్శి శ్రీనివాస్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

నాగారం : గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పులుసు సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నష్టపోయిన వరి పంటకు ఎకరాకు రూ.20వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. అనేక ఇళ్లు నేలమట్టమయ్యాయని, బాధితులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలన్నారు. వచ్చేనెల 22న రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, మహిళలు, వృత్తిదారులు, యువతి, యువకులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముట్టడిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి, మండల కమిటీ సభ్యులు కడియం కుమార్, వెంకటేశ్వర్లు, మల్లయ్య, రాములు పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో జాగ్రత్తలు పాటించాలి



మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసన్నకుమార్

సూర్యాపేటటౌన్ : ఈ నెల 27వ తేదీ నుంచి జరగనున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్ అన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజల భద్రత, శాంతి పరిరక్షణకు సంబంధించి బుధవారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో గణేష్ ఉత్సవ కమిటీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్డీఓ వేణుమాధవ్, తహసీల్దార్ కృష్ణయ్య, ఫైర్ అధికారి జానయ్య, పట్టణ, రూరల్ సీఐలు వెంకటయ్య, రాజశేఖర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

చివ్వెంల(సూర్యాపేట) : గణేష్ నవరాత్రోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూర్యాపేట డీఎస్పీ వడ్డె ప్రసన్నకుమార్ అన్నారు. బుధవారం చివ్వెంల మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో నిర్వహించిన పోలీస్ భరోసా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో రహదారి వెంట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ మహేశ్వర్, మాజీ ఎంపీటీసీ వేములపల్లి వాసుదేవరావు, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, నరేష్, సురేష్, సతీష్, వెంకన్న, లింగానాయక్, యల్లయ్య, గోపయ్య, గురులింగం పాల్గొన్నారు.

ఉత్సవ కమిటీ సభ్యులకు అవగాహన

తుంగతుర్తి : వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీఐ నరసింహారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో వినాయక చవితి కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. వినాయకుడి మండపాలు వేసుకునే వారు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై రుద్ర క్రాంతి కుమార్, వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా భరోసాపై అవగాహన

తిరుమలగిరి(తుంగతుర్తి): తిరుమలగిరి మండలంలోని గుండెపురి గ్రామంలో బుధవారం పోలీసులు ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారం సీఐ నాగేశ్వరరావు, ఎస్సై వెంకటేశ్వర్లు సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. చట్టాల అమలు, జైలు శిక్షలు, వ్యక్తుల సత్ప్రవర్తన అంశాలను వివరించారు. ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని, క్షణికావేశంతో నేరాలకు పాల్పడొద్దని సూచించారు.